# <u>వృషభరాశి ఫలితములు</u>

ఈరాశి వారికి బృహస్పతి గ్రహం  మే 15 నుండి ద్వితీయ స్థానమైన మిథునరాశి యందు తామ్రమూర్తిగా  శుభుడు గా సామాన్యఫలితములను ఆపై అక్టోబర్ 18 నుండి డిసెంబర్ 5 వరకు లోహమూర్తిగా అశుభుడు గాను ఆపై వత్సరాంతం ద్వితీయంలో సువర్ణమూర్తిగా శుభుడుగా సంచారం చేయనున్నాడు.

శ్లో॥ మన సౌఖ్యం యశోవృద్ధి సౌభాగ్యం చ ధనాగమః

ధర్మవ్యయం మనసౌఖ్యం ద్వితీయ స్థానగే గురౌ ॥

గురువు ద్వితీయ రాశియందున్నప్పుడు మనస్సునకు ఆనందమును, కీర్తియు, ధనలాభమును, సర్వవిషయములయందును శుభఫలితములు కలుగుచుండుటయు ధర్మకార్యములు జేయుట మొదలగు శుభఫలితములు కలుగును.

శ్లో॥ ఆరోగ్య మర్థలాభద్వ స్త్రీ పుత్ర సుఖవర్ధనం ।

చిత్తశుద్ధి రభీష్టార్థం ఏకాదశ గతే శనౌ ॥

శని సంవత్సరమంతా ఏకాదశ స్థానమందు సువర్ణమూర్తిగా శుభుడుగా వుండుట వలన ఆరోగ్యమును, ధనలాభమును, సంతానప్రాప్తియును సంతోషమును ప్రయత్న కార్యములయందు జయము కల్గును.

రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సంవత్సరమంతా దశమ, చతుర్థ స్థానములయందు రజిత మూర్తులు గాను సౌభాగ్య కరమగు ఫలితములిచ్చుచూ  సంచరించును. వృషభరాశి వారికి అష్టమ మరియు ఏకాదశ స్థానాధిపతి అయిన  గురువు  కుటుంబ స్థానమైన మిథునంలో సంచారం చేత న్యాయపరమైన అంశాలలో విజయం పొందడం, అప్పులు తీరడం, వ్యాధుల ప్రభావం తగ్గి  స్వస్థత చేకూరడం గమనించ వచ్చు. చేతిలో ధనమునకు లోటు ఉండదు. కానీ సంపదను పెంచడం అంత సులభం కాదు. అయితే, మీరు సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పొదుపు చేస్తారు. పూర్వపు ఆస్తుల విలువలు పెరుగుతాయి. ఈ సమయం కుటుంబ సభ్యులను కలుపుకుని కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తే, వృద్ధి కనబడుతుంది. ఉద్యోగాలు చేసే వారికి కూడా గౌరవం మరియు పదవి ఉన్నతి కలుగుతాయి. మీరు ధార్మిక కార్యక్రమాల్లో కూడా అంతో ఇంతో సహాయపడతారు.

ఈ రాశి వారికి శని భాగ్య, రాజ్యాధిపతి ప్రస్తుతం ఏకాదశ స్థానమందు సంచారం అనుకూలం. వృత్తులలో విజయాలు మరియు ఆర్థిక వృద్ధి కలగడం చూస్తారు.  వాణిజ్యపరమైన వృద్ధి మరియు ఆధిపత్యం రావడం గమనించ వచ్చు.  వృత్తి వ్యాపారాల్లో మీకంటే పెద్దవారిని గౌరవించుకుంటూ అనుకువతో రాణిస్తారు.  దూర ప్రయాణాలు చేస్తారు. మీ సమస్యలు తొలగి విజయపథం వైపు పయనించే విధంగా  మీ కృషి ఉంటుంది . జూలై నవంబర్ మధ్యకాలంలో శని తిరోగమనంలో ఉన్నప్పుడూ సంతానం గురించి కొన్ని ఆందోళనలు ఇబ్బందులు కలుగుతాయి. కానీ ఆ తదుపరి

కాలంలో ఈ విషయంలో ఉపశమనం ఉంటుంది. పదోన్నతి కలుగుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధిస్తారు. సామాజిక జీవితం అనుకూలమవుతుందు.

మిగతా రవి - బుధ - శుక్ర – గురు- కుజ గ్రహములు శుభాశుభ ఫలితములిచ్చు వారు అయి సంచరించుట వలన, ఈ రాశివారికి ఈ వత్సరమంతయు చాలా అనుకూలంగా ఉంటుంది.

గణపతి ఆరాధన, అశ్వత్థ వృక్ష ప్రదక్షిణలు చేస్తే మానసిక ప్రశాంతత కలుగుతుంది. దశమ స్థానంలో రాహువు సంచారం వలన ఉద్యోగం లో మంచి ఫలితాలను ఇస్తాడని భావించినప్పటికీ, ఒక ఉద్యోగం వదలి వేరే ఉద్యోగం చూచుకోవడం లేదా ప్రయత్నం చేయటం జరుగును. ఆత్మవిశ్వాసంగా మరియు స్వాభిమానంతో ఉంటారు. మీ తల్లిదండ్రులకు ఆరోగ్య సమస్యలు ఉంటాయి. చతుర్ధ స్థానమందు కేతు సంచారం నిర్లిప్తతకు కారణం అవుతుంది. మొత్తం మీద ఈ రాశివారికి ఈ సంవత్సరం అంతా మంచి అనుకూల కాలం. ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 6.

# నెలవారీ ఫలితములు

2025 ఏప్రిల్ - ఈ మాసంలో మీ ఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతుంది. మీ కృషి, తెలివైన పెట్టుబడులు, మరియు వ్యాపార ప్రయత్నాలు మంచి ఫలితాలను అందించవచ్చు. కుటుంబ సభ్యుల సహకారం మీ ఆర్థిక మరియు భావనాత్మక స్థిరత్వానికి దోహదం చేస్తుంది. వారి ప్రోత్సాహం మరియు మద్దతుతో మీరు మరింత నమ్మకంగా ముందుకు సాగగలుగుతారు. కుటుంబ సభ్యులతో అనుసంధానం మెరుగవుతుంది. వారితో కలిసి సమయం గడపడం మీ సంబంధాలను మరింత బలపరుస్తుంది. మీ కృషి మరియు వ్యవహార శైలితో మీరు సమాజంలో గౌరవం పొందుతారు. మీ మనోభావాలు మరియు నిర్ణయాలు ఇతరులపై సానుకూల ప్రభావం చూపగలవు.

2025 మే - మీ మాటల చాతుర్యం ఈ మాసంలో మరింత ప్రాముఖ్యతను పొందుతుంది. మీరు ఇతరులతో స్పష్టమైన మరియు సానుకూల సంభాషణల ద్వారా సమస్యలను పరిష్కరించి, మీకు కావాల్సిన ఫలితాలను పొందగలుగుతారు.

మీరు స్వచ్ఛమైన నిజాయితీని ప్రదర్శించి, ఎదురయ్యే అడ్డంకులను విజయవంతంగా అధిగమించగలుగుతారు. ఈ గుణం మీకు నూతన అవకాశాలను తెరవగలదు మరియు మీ జీవితంలో ప్రశంసలను పొందడంలో సహాయపడుతుంది. కుటుంబంలో విస్తరణ లేదా పురోగతి సాధ్యం అవుతుంది. కుటుంబ సభ్యుల మధ్య ఆనందం, శ్రేయస్సు పెరుగుతాయి. ఇది వ్యక్తిగత ఆనందానికి మరియు మీ బలమైన కుటుంబ బంధాలకు సహకరిస్తుంది.

**2025 జూన్** - ఇతరులతో స్నేహపూర్వక సంబంధాలను నిలుపుకోవడంలో మీరు చురుకుగా ఉండాలి. మీ సంభాషణలు మరియు ప్రవర్తన స్నేహపూర్వకంగా ఉంటే, మీరు అద్భుతమైన వ్యక్తిగత మరియు వృత్తి సంబంధాలను బలపరచగలుగుతారు. ఈ మాసంలో తలనొప్పి మరియు కంటి సమస్యలు కలగవచ్చు. మీరు వీటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ముఖ్యమే. మీ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఈ సమయంలో అత్యవసరం. ఈ మాసంలో కొన్ని

ప్రణాళికలు ఆశించిన స్థాయికి చేరుకోక పోవచ్చు, కానీ కొన్ని అనుకోని ప్రయోజనాలు కూడా ఉండొచ్చు. మీరు అనుకూల మార్గాలను అన్వేషించి ముందుకు సాగడం ద్వారా మెరుగైన ఫలితాలను పొందగలుగుతారు. కొత్త పెట్టుబడులకు అనుకూల కాలం కాదు.

**2025 జూలై** - మీ పనులు విజయవంతంగా పూర్తవ్వాలంటే సూక్ష్మ ప్రణాళిక చాలా ముఖ్యమైంది. ఇతరుల సహకారం కోరుకోవడం, వారి నైపుణ్యాలను వినియోగించుకోవడం ద్వారా మీ లక్ష్యాలను సులభంగా సాధించగలుగుతారు.

ఈ మాసంలో కొత్త ఆర్థిక అవకాశాలు ఎదురవుతాయి. మీ చాతుర్యం మరియు కృషితో అదనపు ఆదాయ మార్గాలను కనుగొని ఆర్థికంగా ముందడుగు వేస్తారు. మీ నిరంతర కృషి ఆశించిన ఫలితాలను అందిస్తుంది. మీ ప్రణాళికలు విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మీరు ప్రోత్సాహంతో పనిచేస్తే మరింత గౌరవం మరియు విజయాన్ని పొందగలుగుతారు. సోదరులు లేదా సోదరీమణుల ద్వారా శుభవార్తలు వచ్చి మీ ఆనందాన్ని పెంచగలవు. వారి పురోగతికి మీరు గర్వపడతారు, మరియు కుటుంబ సంబంధాలు మరింత బలపడతాయి.

**2025 ఆగస్టు** - ఈ మాసంలో మీరు చేపట్టిన ప్రతీ పని సకాలంలో పూర్తవుతుంది. మీరు మీ పనుల పై దృష్టి పెట్టడం, జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం ద్వారా విజయం సాధించగలుగుతారు. మీ ధైర్యం మరియు సంకల్పంతో సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధిస్తారు. ప్రతి పరిస్థితిని నిశితంగా విశ్లేషించి ధైర్యంగా ముందుకు సాగగలుగుతారు. ఉద్యోగ మరియు వృత్తి రంగాలలో మీరు ముందడుగు వేస్తారు. మీ కృషి మరియు నైపుణ్యంతో వృత్తిలో పైస్థాయికి చేరుకోవడానికి అవకాశాలు ఉండవచ్చు. ఈ మాసం జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఈ మాసంలో ఆర్థిక లాభాలు పొందే అవకాశాలు అధికం. వ్యక్తిగత జీవితం మరింత సాఫల్యాన్ని పొందగలదు, మరియు మీరు సమాజంలో గౌరవనీయ స్థానాన్ని పొందగలుగుతారు. శారీరకంగా మీరు ఆరోగ్యంగా ఉండి, మీ రోజువారీ కార్యకలాపాలకు మరింత ఉత్సాహాన్ని పొందుతారు.

**2025 సెప్టెంబర్** - ఈ నెల మీ కళాత్మకతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. మీరు మీ ఆలోచనలను, సృజనాత్మక భావాలను ఇతరులకు ప్రత్యేకంగా వివరించగలుగుతారు. ఇది పాటలు, గీత రచనలు, లేదా చిత్రలేఖనం వంటి రంగాలలో అభిరుచిని పెంచుతుంది. మీరు రచనా వ్యాసంగంలో మరింత మెలుకువలు ప్రదర్శిస్తారు. మీ పదవిన్యాస శైలి స్పష్టంగా మరియు ఆకర్షణీయంగా ఉంటుంది, ఇది మీకు పాఠకుల నుండి ప్రశంసలు తెచ్చిపెట్టగలదు. కుటుంబ సభ్యులతో, ముఖ్యంగా తోబుట్టువులతో మంచి సంబంధాలు కొనసాగుతాయి. వారి సహకారం మరియు అనురాగం మీకు మానసిక శాంతి, సంతోషాన్ని తెస్తుంది. సామరస్య పూర్వకమైన సంభాషణలు సంబంధాలను

మరింత బలపరుస్తాయి.మీ నైపుణ్యాలు, వ్యక్తిగత గుణాలు మీకు సామాజిక గుర్తింపును తెస్తాయి. మీరు ఒక సమాజంలో నాయకత్వం వహించ గలిగే స్థాయికి ఎదగవచ్చు.

**2025 అక్టోబర్** - ఈ మాసంలో మీరు పెట్టుబడులు పెట్టి వ్యాపార రంగాలలో లాభాలు పొందటానికి అనువైన కాలం. మార్కెట్‌లో మంచి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మీరు ఆర్థికంగా స్థిరంగా ఉండవచ్చు. మీకు అంది వచ్చిన అవకాశాలను సానుకూలంగా ఉపయోగించుకోండి. పెట్టుబడులు వేసే ముందు కాస్త పరిశీలన చేయడం మంచిది. మానసిక ఒత్తిడి, మనోవేదన, ఆందోళన కొంత తగ్గి శాంతి చేకూర్చుకుంటారు. మీరు సానుకూల దృక్పథంతో ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొంటూ, మీరు మీ లక్ష్యాలను సాధించడానికి ముందుకు సాగుతారు. ఈ నెల మీరు ఎలాంటి అనవసరమైన విషయాలలో తల దూర్చకుండా ఉంటే మంచిది. కుటుంబం మరియు స్నేహితులతో కలిసి మంచి సమయాలు గడిపి మీరు మీ మనసుకు నచ్చినట్టు  సంతోషాన్ని పొందగలరు. ఈ నెల, అదృష్టం మీ పక్షంలో ఉంటుంది. మీరు కొన్ని సందర్భాల్లో అనుకోని విజయాలను పొందవచ్చు.

**2025 నవంబర్** - ఈ మాసంలో మీరు దూర ప్రయాణాలు చేపడతారు, అవి మీకు ఆధ్యాత్మిక చింతన లేదా ఆర్థిక లాభాల ఫలితాలను అందించవచ్చు. ఈ ప్రయాణాలు మీకు కొత్త అనుభవాలను ఇస్తాయి. ఈ నెలలో మీరు సౌకర్యవంతమైన మరియు విలాసవంత మైన జీవన అనుభవం పొందవచ్చు. మీ ఇంటి లోని పరిస్థితులు మరియు కుటుంబ సంబంధాలు మంచి దిశలో సాగుతాయి. కొత్త సౌకర్యాలు పొందడం లేదా ఇంటి వృద్ధికి కావలసిన ఆలోచనలు చేస్తారు . మీరు ఉద్యోగంలో పై అధికారుల మన్ననలు పొందుతారు. మీ కష్టపడి చేసిన పనికి గుర్తింపు లభిస్తుంది, మీరు ఎదగడానికి కొత్త అవకాశాలు లభిస్తాయి. ఈ మాసంలో మీరు మీ శరీరానికి శ్రద్ధ వహిస్తారు. ఆరోగ్యకరమైన నియమాలు మరియు జీవనశైలిని పాటించడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంచుకుంటారు. వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం  మరియు సమయానికి నిద్ర అలవరచు కోండి అది మీ  ఆత్మవిశ్వాసం పెంచి మీ శరీరాన్ని బలంగా ఉంచుతాయి.

**2025 డిసెంబర్** - ఈ నెల మీరు వైవాహిక జీవితంలో పూర్తి ఆనందాన్ని పొందుతారు. మీ భార్య/భర్తతో ఉన్న సంబంధాలు మరింత బలంగా, శాంతిగా ఉంటాయి. మీరు ఆర్థికంగా మరియు సామాజికంగా ఆనందంగా జీవించగలుగుతారు. ఈ మాసంలో, మీరు మరియు మీ భాగస్వామి పరస్పరం గౌరవాన్ని చూపిస్తారు. ఈ కాలంలో మీరు, మీ జీవిత భాగస్వామితో మాత్రమే కాదు, మిగతా కుటుంబ సభ్యులతో కూడా అభిప్రాయాలను గౌరవించే ధోరణిని పాటిస్తారు. దీనివల్ల మనస్పూర్తిగా సమాజంలో మరియు కుటుంబంలో సంతృప్తి ఏర్పడుతుంది. కొత్త కొత్త ఆలోచనలు లేక వ్యాపకాలు పుడతాయి. విలాసాలకు లేక విహారాలకు కొంత ధనం ఖర్చు చేస్తారు.

**2026 జనవరి** - ఈ మాసం మీరు వృత్తి వ్యాపారాలలో అధిక ఆదాయాన్ని సంపాదిస్తారు. మీరు భాగస్వామ్య పెట్టుబడులు లేదా వ్యాపారం ద్వారా మంచి లాభాలను పొందగలుగుతారు. ఇది మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. ఈ నెల మీరు సుఖ కరమైన జీవితం అనుభవించగలుగుతారు. వృత్తి ఉద్యోగాలలో కొంత మెరుగుదల ఉంటుంది. నూతన ఉద్యోగాలు, అనుకూల మార్పులు, పదోన్నతులు అనుకూలంగా ఉంటాయి.  ఇది మీ భవిష్యత్తు ఆర్థిక సంక్షేమాన్ని మరింత బలోపేతం

చేస్తుంది. మీరు ఈ మాసంలో దూర ప్రయాణాలు చేయవచ్చు. ఇది ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా లేదా వ్యక్తిగత అభివృద్ధికి దోహదం చేసే ప్రయాణాలు కావచ్చు. మీరు కొత్త అనుభవాలను పొందతారు. బదిలీ ప్రయత్నములు ఫలిస్తాయి.

**2026 ఫిబ్రవరి** - ఈ మాసంలో మీరు వృత్తి పరంగా ముందంజ వేయగలుగుతారు. మీరు మీ కృషి, పట్టుదలతో పనులను సకాలంలో పూర్తి చేయగలుగుతారు. మీరు రాజకీయ వ్యవహారాల్లో ఉపయోగించగలిగే పలుకుబడితో, సమాజంలో లేదా కార్యరంగంలో ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయగలుగుతారు. మీ మాటలు, కార్యాచరణలు మీకు పెద్ద పేరును తెస్తాయి. ఈ మాసంలో, మీకు నేత్ర సంబంధ వైద్య చికిత్సలు అవసరమవుతాయి. కంటికి సంబంధించిన సమస్యలు చిన్నగా కానీ నిర్లక్ష్యం చేయకుండా, సమయానికి వైద్య సాయం తీసుకోవడం మేలు. వ్యాపారస్తులు ఒకింత జాగ్రత్త పడడం మంచిది. ప్రభుత్వ ఉద్యోగాలు లభించే సమయం. ధాన్యం - నూనె -ఇనుము -బంగారం వెండి వ్యాపారాలు మంచి లాభాలనిస్తాయి. రాజకీయ నాయకులకు అప్రమత్తత, విద్యార్థులకు కృషి అవసరం.

**2026 మార్చి** - ఈ మాసం మీ అధికారం పెరుగుతుంది. మీరు వృత్తి లేదా వ్యాపార రంగంలో కొన్ని నూతన  అవకాశాలను పొందవచ్చు. మీకు ప్రమోషన్ లేదా ఇంక్రిమెంట్స్ కూడా రావచ్చునని సూచన ఉంది. మిమ్మల్ని అధికారంలో ఉన్నవారిగా గుర్తించేందుకు ఈ మాసం అనుకూలంగా ఉంటుంది. ఈ మాసం ఉద్యోగస్తుల కోసం అనుకూలం. ఇది మీ కార్యనిర్వాహక సామర్థ్యాలను మరింత అధికారం ఇవ్వడానికి దారితీయవచ్చు. ఈ మాసంలో మీ మాతృ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి. ఆమె ఆరోగ్యం సంబంధిత ఏమైనా సమస్యలు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి జాగ్రత్తగా వైద్య సహాయం తీసుకోవడం మేలు. స్త్రీల యత్నాలు అన్ని రంగాలలో మామూలు లాభాల నైనా ఇస్తాయి.

## <u>పరిహారాలు</u>

1. శుక్ర - కుజ - రాహులకు వేదమంత్రం. శాంతిజపం మరియు హోమం - తర్పణం చేయించుకోవాలి.

2. రుద్రాభిషేకం చేయించండి.

3. సుందరకాండలోని 15వ సర్గ, 36, 38, 41 సర్గలు ఒకసారి పారాయణం చేయండి లేక చేయించండి.

4. ఆదిత్య హృదయం - ఆశ్వయుజ - కార్తీక - మార్గశిర - పుష్యమాసాల్లో పారాయణం చేయించండి.

మీ జీవితాంతం అన్ని కార్యములు అవిఘ్నంగా జరుగుటకు శుభానికి రోజు "ఓం నమో భృగురామాయ నమో నమః " మంత్రాన్ని రోజు 108 సార్లు పారాయణం చేసుకోండి.

పంచాంగ కర్త : డా భువనగిరి మురళీ కృష్ణ శర్మ సిద్ధాంతి . నార్త్ కరోలినా . 3365176268.